క్లుప్తంగా

కంభం ఎస్‌ఐకి ప్రశంసపత్రం



ఎస్పీ మలికాగర్గ్ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు

కంభం: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో గుడ్ మానిటరింగ్ ట్రయల్ ద్వారా పలు కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు కావడంలో చేసిన కృషికి ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావును ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు. మంగళవారం ఒంగోలులో ఎస్పీ చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐని పలువురు అభినందించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

త్రిపురాంతకం: మండలంలోని విశ్వనాథపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభించనున్నారు. అధికారులంతా పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.

రేపు ఏకాదశి ప్రత్యేక పూజలు

గిద్దలూరు రూరల్: మండలంలోని వెల్లుపల్లె గ్రామ సమీపంలో ఉన్న రామకృష్ణ ధ్యాన మందిరం ఆవరణలో ఈ నెల 29న ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కాశిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

ముండ్లమూరు (తాళ్లూరు): విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదవాలని ఎంఈఓ సుబ్బయ్య అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్ వై.కృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేస్తోందన్నారు. జగనన్న విద్యా కిట్లు, జగనన్న గోరుముద్ద, జగనన్న ఆణిముత్యాలు, రాగిజావ, బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, అమ్మఒడి పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందన్నారు. హెచ్‌ఎం సురేష్, కమిటీ సలహాదారులు ప్రసాదరెడ్డి, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు

ముండ్లమూరు: మండలంలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు 17 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైనట్లు ఏఈ భూరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ఉమామహేశ్వరపురానికి 8, నూజిళ్లపల్లికి 7, సింగనపాలెం 1, సుంకరవారిపాలెం 1, చొప్పున మొత్తం 17 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరుతో లోఓల్టేజీ సమస్య తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

డీలర్లు రైతులకు జవాబుదారీగా ఉండాలి

ముండ్లమూరు (తాళ్లూరు): విత్తన విక్రయ షాపు డీలర్లు రైతులకు జవాబుదారిగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. తాళ్లూరులోని పలు షాపుల్లో మంగళవారం ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అనుమతి పొందిన షాపుల్లో విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో రసీదులు తీసుకోవాలని చెప్పారు. గడువుతీరిన విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు.

బడి బాట పట్టండి

యర్రగొండపాలెం: చిన్నారులు బడి బాట పట్టాలని, చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిష్టించే అవకాశం ఉందని సార్ఫ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వీరభద్రాపురం, దద్దణాల గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యత గురించి నినాదాలు చేశారు. చదువులకు ఎటువంటి ఖర్చు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టిందని నినాదాలు చేశారు. ఆ సంస్థ ఏపీఎం మరియబాబు, సీఎఫ్‌సీ అంకయ్య, వీటీడీపీ అధ్యక్షుడు నాగన్న పాల్గొన్నారు.

సురక్ష గ్యాస్ పైప్ వినియోగదారులకే బీమా

పొదిలి: ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీ ధ్రువీకరించిన సురక్ష పైపు, రెగ్యులేటర్ వినియోగదారులకు మాత్రమే ప్రమాద బీమా వర్తిస్తుందని స్థానిక కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు సాయి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ వినియోగదారులు ప్రస్తుతం వాడుతున్న పైపు, రెగ్యులేటర్‌ను పరీక్షించుకుని, మార్చుకునేందుకు తమ కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు. గ్యాస్ డెలివరీ బాయ్ ద్వారా నిర్దేశిత ప్రమాణాలతో కూడిన పైపు, రెగ్యులేటర్ అమర్చుతామని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



వృద్ధురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: సమస్యల పరిష్కారానికే మీ గడప ముందుకు వచ్చామని, ప్రతి ఒక్కరి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారమార్గం చూపుతూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం దరిమడుగు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవ్వాతాతలను పలకరించి పింఛను గురించి వాకబు చేయగా ఠంచన్‌గా వస్తోందంటూ ఆనందంగా చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవరత్నాలు పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలందరికీ మేలు చేస్తున్న సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ పేతురు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, బోడపాడు సర్పంచ్ ఎం.రమణారెడ్డి, పార్టీ నాయకులు ఎస్వీ రంగారెడ్డి, సీహెచ్ తిరుపతిరెడ్డి, జి.చిన్నరంగారెడ్డి, జవ్వాజి లోకనాథ్‌రెడ్డి, సుబ్బయ్య, వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఏపీఎం రమేష్, కొలగట్ల శివారెడ్డి, వై.రంగయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రేపు పొదిలి ఎస్‌ఎస్ ట్యాంక్‌కు శంకుస్థాపన



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పొదిలి రూరల్: పొదిలి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌గా మార్చే పనులు ఈ నెల 29వ తేదీన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ పార్టీ కన్వీనర్లు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్ బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి పేర్కొన్నారు. పొదిలి–దర్శి రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాసంకల్ప పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మంజూరు చేశారని తెలిపారు. సుమారు రూ.50.13 కోట్ల అంచనా వ్యయంతో దర్శి నుంచి పొదిలి పెద్దచెరువుకు అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేస్తున్నా ప్రతిపక్షాలు మాత్రం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. 40 ఏళ్ల కల త్వరలోనే సాకారం కానుండటంతో పొదిలి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో పార్టీ నేతలు జి.శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, పులిగొర్ల శ్రీనివాసులు, ముల్లా జాకీర్, హసన్‌వలి, మస్తాన్‌వలి, రాములవీడు శ్రీను, కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ రమణారెడ్డి

బేస్తవారిపేట: మండలంలోని జేసీ అగ్రహారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోట్‌పుస్తకాల పంపిణీ చేశారు. 1 నుంచి 5వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువైన నోట్ బుక్స్‌ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అధికారి తోట కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చేగిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లిష్ మీడియం విద్యను అందిస్తున్నారు, ప్రభుత్వ బడుల్లో అన్నీ వసతులు, డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజనం, టెక్స్ట్‌బుక్స్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అవాస్తవాలు ప్రచురించొద్దు



విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న బాలాజీనాయక్

దర్శి: నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని దినపత్రికల్లో అవాస్తవాలు ప్రచురిస్తున్నారని, అలా ఎక్కడా జరగడం లేదని సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ తెలిపారు. పట్టణంలోని పలు ఎరువులు విత్తనాల దుకాణాల్లో మంగళవారం ఆయన తనిఖీలు చేశారు. బాలాజీనాయక్ మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో 16172 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నామన్నారు. గత సంవత్సరం 13 వేల నుంచి 14 వేల వరకు పత్తికి ధర పలకడంతో ఈ సంవత్సరం కూడా పంటపై ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్, వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేసి రాత్రి వేళల్లో జీపుల్లో వచ్చి అమ్మే వారిని గుర్తించాలని ఆదేశించినట్లు తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన 40 మంది ప్రైవేటు డీలర్ల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపినట్లు తెలిపారు. రైతులు ఎక్కడ కొనుగోలు చేసినా బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

దర్శి: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నార్త్‌లో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గొర్రెపాటి వేణు, కావూరి నాగలక్ష్మి, ముల్లా జక్రియలను ఘనంగా సన్మానించారు. గతంలో పాఠశాల అభివృద్ధికి వారు చేసిన కృషి, సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు భగవద్గీత అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ కాకర్ల రఘురామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపును తీసుకొస్తాయని చెప్పారు. ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చక్రధర్, సీనియర్ నాయకులు వేమా రమణయ్య, సీహెచ్ బసవయ్య, తూము శ్రీనివాసరావు, శింగంశెట్టి రామారావు, అల్లూ రమణారెడ్డి, నాగభూషణం, శ్రీనివాసరావు, సులోచన, షాహినా బేగం, ఖాశీం వలి పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



పొదిలిలో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ

మార్కాపురం టౌన్: ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ రమాదేవి హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ధరల పట్టిక ప్రదర్శించాలని చెప్పారు. అనుమతి లేని విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవన్నారు. కొనుగోలు చేసిన వాటికి రశీదు ఇవ్వాలన్నారు. ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, వ్యాపారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి: నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి ఎస్‌కే.జైనులాబ్దిన్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని స్పష్టం చేశారు. విత్తనాల కాలపరిమితి, మొలక శాతం రైతులు గమనించుకోవాలని చెప్పారు. దుకాణాల నుంచి సేకరించిన ఐదు సజ్జ విత్తనాల నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు ఏఓ తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితునికి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

దర్శి: ఇటీవల అగ్నిప్రమాదంలో దుకాణం కోల్పోయి రూ.3 కోట్లు వరకు నష్టపోయిన మేడా హనుమంతరావు కుటుంబ సభ్యులను మద్దిశెట్టి శ్రీధర్ మంగళవారం పరామర్శించారు.అగ్ని ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. వారికి అన్నీ విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

వృద్ధులకు అన్నదానం

సొసైటీ మాజీ అధ్యక్షుడు పూసల చిన్నయ్య సతీమణి సుశీల 7వ వర్ధంతి సందర్భంగా మద్దిశెట్టి శ్రీధర్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధాశ్రమంలో వారు చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రవి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎర్రయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయండి



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

మార్కాపురం: ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేందుకు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. నూతనంగా కమిటీలో నియమితులైన సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ఎస్సీఎస్టీలకు అందేలా కృషిచేయాలన్నారు. కమిటీ సభ్యులు బూదాల గురవయ్య, ఆదిమూలపు అనీల్, రోజ్‌లిడియా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో రాక్‌వెల్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. పాఠశాల విద్యార్థులు 39 మంది పోటీల్లో పాల్గొనగా 16 మంది స్వర్ణం, 10 మందికి రజతం, ఏడుగురికి కాంస్య పతకాలు దక్కాయని వివరించారు. వీరు జూలై 15, 16వ తేదీల్లో విజయనగరంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. చిన్నారులను డైరెక్టర్ సింధూజ, ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు అభినందించారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బిగ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు

తర్లుపాడు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. సంస్థ వ్యవస్థాపకుడు చాంద్ పాషా, డైరెక్టర్ జి.శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. హెచ్‌ఎం సుధాకర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకునిరావాలని ఆకాంక్షించారు.

సాగర్ నీరు సరఫరా చేయాలి

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ సచివాలయం వద్ద తాగునీరు సరఫరా చేయాలని కోరుతూ మహిళలు నిరసన తెలిపారు. ఆరు నెలలుగా నీటి కోసం ఇబ్బంది పడుతున్నట్లు మహిళలు ఆరోపించారు. అధికారులు స్పందించి సాగర్ నీరు సరఫరా చేయాలని కోరారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న డీవైఈఓ చంద్రమౌళీశ్వర్

కొనకనమిట్ల: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తోందని మార్కాపురం డీవైఈఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్.నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన పేరెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద పథకాలు అమలు చేస్తూ, బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్స్ అందజేయడం ద్వారా విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తోందని తల్లిదండ్రులకు వివరించారు. తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశాన్ని హెచ్‌ఎం నాగేశ్వరరావు చదివి వినిపించారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ పి.వెంకటరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

✎ మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలు చేస్తున్న పథకాలను ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ వివరించారు.

జగనన్న సురక్షపై వలంటీర్లకు శిక్షణ



వలంటీర్లకు సూచనలిస్తున్న డీఎల్‌డీఓ



సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

కంభం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వలంటీర్లు బాధ్యతగా నిర్వర్తించాలని డీఎల్‌డీఓ సాయికుమార్ అన్నారు. మంగళవారం కందులాపురం సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై నిర్వహించిన శిక్షణ తరగతుల్లో హాజరైన ఆయన వలంటీర్లకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి వివరాలు నమోదు చేసుకునే వలంటీర్లు ప్రజల సమస్యలపై దృష్టి సారించి వారికి కావాల్సిన ధ్రువీకరణపత్రాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో డీఎల్‌డీఓను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, డిష్ మున్నా, కొత్తపల్లి శ్రీను పాల్గొన్నారు.

సురక్ష పథకంతో సమస్యల పరిష్కారం

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని పులిపాడులో మంగళవారం జగనన్న సురక్ష పథకం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఎలా పరిష్కరించాలో సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి రాజరాజేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేతో సమస్యలు పరిష్కారం

పొదిలి రూరల్: అర్హత ఉన్నా ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్న వారిని గుర్తించి న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ శ్రీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పాములపాడు, ఆముదాలపల్లి పంచాయతీల్లో జగనన్న సురక్ష సర్వే నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తామన్నారు. జగనన్న సురక్షలో భాగంగా 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ఉపయోగం

మార్కాపురం టౌన్: సీఎం వైఎస్ జగన్ చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ సూచించారు. మంగళవారం 10వ సచివాలయం పరిధిలోని 16, 17వ వార్డుల వలంటీర్లు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితంగా అందించనున్న 11 రకాల సేవల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. కౌన్సిలర్ హర్షిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

1 నుంచి జగనన్న సురక్ష గ్రామసభలు

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని 9 సచివాలయాల పరిధిలో జూలై 1వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తహసీల్దార్, ఎంపీడీఓతోపాటు మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. 1వ తేదీ పాములపాడు సచివాలయం, 3న ఆముదాలపల్లి, 5న సూదనగుంట, 7న ఉప్పలపాడు, 10న ఏలూరు, 12న కుంచేపల్లి, 14న తలమళ్ల, 17న మల్లవరం, 19న కొండాయపాలెం సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెదన్నపాలెంలో పేరెంట్స్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ అమీర్

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో పీఎంసీ చైర్మన్ అంజలి అధ్యక్షతన మంగళవారం పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ–2 షేక్ అమీర్ మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే పథకాల గురించి వివరించారు. మన రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా నాడు–నేడు పనులు ప్రవేశ పెట్టి పాఠశాలను అభివృద్ధి పరిచారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా ఊహించని రీతిలో పెరిగిందన్నారు. మరి ముఖ్యంగా బాలికల హాజరు మెరుగు పడిందన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరిప్పించాలని తల్లిదండ్రులను ఎంఈఓ కోరారు. ప్రధానోపాధ్యాయుడు మోహన్ నరసింహన్, ఉపాధ్యాయులు కటారి వెంకటేశ్వర్లు, రవికుమార్, పి.నాగాంజలి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కంభం: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందని మండల విద్యాశాఖాధికారి మాల్యాద్రి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోర్డు స్కూల్, నాయక్ వీధిలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుకలు, గోరుముద్ద, ఇతర పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు, పీఏసీ చైర్మన్ ఖాసింపీరా, సీఆర్పీ మురళి పాల్గొన్నారు.

రైతు సేవల్లో అలసత్వం వద్దు



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కురిచేడు: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించే సేవల్లో వ్యవసాయశాఖ సిబ్బంది అలసత్వం వహించవద్దని, సకాలంలో సేవలు అందించాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకు కె.బాలాజీనాయక్ ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని బోధనంపాడు రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిష్టర్లు పరిశీలించారు. రైతులకు సబ్సిడీపై కందులు అందజేశారు. వ్యవసాయ సీజను ఆరంభం కావడంతో రైతులకు పంట విత్తనాలు, మట్టి పరీక్షలు, పొలంబడులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. మండలంలోని గ్రామీణ వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కౌలు రైతులకు కౌలు కార్డులు త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. వ్యవసాయాధికారి పి.మధుబాబు, ఏఈఓ కె. ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని అర్హత ఉన్న రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కంది, కొర్ర విత్తనాలను ముండ్లమూరులో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షమమే లక్ష్యంగా సకాలంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతు సాగు చేయడమే లక్ష్యంగా అవసరమైన విత్తనాలు సరఫరా చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరెడ్డి, దర్శి ఏడీఏ బాలాజీనాయక్, ఏఓ ఫారుక్ పాల్గొన్నారు.

గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న హిందూ సంఘాల నాయకులు

మార్కాపురం టౌన్: గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసి గోవులను సంరక్షించాలని హిందూ సంఘాల ప్రతినిధులు మంగళవారం సబ్‌కలెక్టర్ సేథు మాధవన్, పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందించారు. గోవధ చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీరారావు, హిందూ చైతన్య వేదిక నాయకులు వెంకటేశ్వరరెడ్డి, జె.శ్రీనివాసులు, లక్ష్మణ్, రంగస్వామిగౌడ్, ఎస్.వెంకటరెడ్డి, జి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.